

# కలలో హరివిల్లు

టి. విజయలక్ష్మి విద్యాసాగర్

నన్ను పిలుస్తూ తలుపు దబదబా బాదేడు వెంకయ్య.

'ఏమిటి వెంకయ్యా, కాస్త ఆగు, వస్తున్నా' అని కళ్ళు నులుముకుంటూ లేచాను నా మాటల మధ్య వెంకయ్య మరో రెండుసార్లు కేకేశాడు. నేను గడియ తీసిందాకా కూడ ఆగక అవర్నించే 'అమ్మా, టెలిగ్రామొచ్చింది' అన్నాడు.

తెల్లటి ఆ కవరులోని రంగుకాగితాన్ని చూస్తే భయమేసింది వెంకయ్యను వెళ్ళమన్నాను వణికే చేతుల్తో కవరు చించాను నా స్వార్థానికి ఫలితం అనుకున్నంతా అయింది

'మదర్ సీరియస్–స్టార్ట్' జయకరం బాబాయి.

అమ్మ! మూడురోజుల్కితమే అమ్మ దగ్గర్నించి ఉత్తరం వచ్చింది తనకు ఒంట్లో బావుండలేదని ఐనా నేను వెళ్ళలేదు అమ్మకు ఎవరు చేస్తున్నారు? ఇన్నాళ్ళూ ఎవరు చేశారు? ఆ అంకంత యింట్లో వంటివాడితో అమ్మ ఒంటరిగా, అనారోగ్యంగా నా కేమీ కాని రోగులకు సేవ చేస్తూ నే నిక్కడ!

నాలుగున్నరకైంది ఏడింటికి ట్రైనుంది. ఇవ్వాళ పెద్దన్న అమ్మకు డబ్బు టి. యం. ఓ. చేశాను కాని అదెప్పుడు చేరుతుందో భారతిదగ్గరా, పనిమాదగ్గిరా అడిగి కొంచెం డబ్బు అప్పు తెచ్చాను. భారతి యింటిపెద్ద టిఫినూ, కాఫీ ఇంది. పొద్దున్న వేవండుకున్న అన్నం అలాగే వుంది. పనిమనిషిని పిలిచి అదిచ్చేశాను. గుడ్డలు సర్దుకుని పెట్టెలో పెట్టుకున్నాను. సెలవుకోసం మాథుర్‌గారి దగ్గిరకెళ్ళాను.

'మీ అమ్మకు ఏమాత్రం క్రిటికల్‌గా వున్నా యిక్కడకు తీసుకొచ్చెయ్. మనమే ట్రీట్ చేద్దాం. పల్లెటూళ్ళలో వాళ్ళు ప్రతిదానికీ భయపడతారు మనం గాభరా పడి అంతదూరం వెళితే అది ఏ మైల్డ్ న్యుమోనియావో ఐవుంటుంది' అన్నారు నాకు ధైర్యం చెబుతూ డాక్టరుగారు. ఆమాటలే నిజం కావాలని మనసులోనే మొక్కుకున్నాను

ఇంత బాధలోనూ ఇంకెప్పుడూ చూడకూడదని నేను నిశ్చయించుకున్న ఆనంద ప్రసాద్‌ను చూడాలనిపించింది నన్ను

[illegible] నడిచాను.

అతను మంచి నిద్రలో వున్నాడు. తట్టి లేపాను, మాట్లాడే అవకాశం యివ్వకుండా 'మా అమ్మకు సీరియస్‌గా వుందని టెలిగ్రాం వచ్చింది. వెళుతున్నాను' అన్నాను.

అతను షాక్ తిన్నట్లుగా 'మై లార్డ్! వెళ్ళండి, వెళ్ళండి' అన్నాడు అతని సానుభూతిచూస్తే జాలేసింది

'మళ్ళీ తొందర్లోనే వస్తాను. ఈ మధ్య మీకు బాగౌతుంది. డిశ్చార్జి కూడా [illegible]' అన్నాను

'మీకు డబ్బు అవసరమౌతుంది తీసి కెళ్ళండి' అంటూ పక్కనున్న టేబుల్ డ్రాయర్ లాగబోయాడు

'వద్దు అవసరంలేదు వెళుతున్నాను' అంటూ లేచాను

అతను దీనంగా తలొంచుకున్నాడు

'నన్ను క్షమించాలి నిన్న మీ డ్యూటీ అవర్సులో ఓ పొరపాటు చేశాను పొరపాటు చేసినందుకు కాదుగాని డాక్టరుగారు మిమ్మల్ని కోప్పడ్డందుకు బాధపడుతున్నాను మీకు తెలియకుండా నిన్న మా తమ్ముడికి పిల్లల్ని గురించి ఓ ఉత్తరం రాశాను నిన్న నా టెంపరేచర్ పెరగటానికి అదే కారణమని డాక్టర్‌గారి అనుమానం.'

నేను మాట్లాడలేదు.

అతను కళ్ళద్దాలుతీసి కళ్ళు తుడుచుకున్నాడు బాగా పీక్కుపోయి, గడ్డం పెరిగిన మొహం కొత్తగా కనిపించింది

నేను నిశ్శబ్దంగా యివతలికొచ్చేస్తుంటే తనలోతాను గొణుక్కుంటున్నట్టుగా 'నేను అందర్నీ యిబ్బంది పెడుతున్నాను' అనుకున్నాడు

గదికి తాళంవేసి, తాళంచెవి నర్సమ్మకిచ్చి, గంటలో నర్సింగ్‌హోం దాటేను, పర్మిషన్ తీసుకుని తను స్టేషన్‌దాకా వస్తానంది భారతి వద్దన్నాను నా ఏడుపు వాళ్ళుకూడా చూడటం నాకిష్టం లేదు

రైలు అరగంట ఆలస్యంగా బయల్దేరింది. రెండు స్టేషన్లు గడిచేటప్పటికి కంపార్టుమెంటు యింకా తొక్కిడి తొక్కిడైంది పన్నెండింటికల్లా జనం పడుకున్నారు. [illegible] తెల్లారి వస్తుందని కిటికీలు కూడా మూసేశారు. గాజుపలకల వెనకాల చీకటిలో టెలిగ్రాఫ్‌తీగలు మసకగా వెనక్కు కదిలి పోతున్నాయి..

మనసు వ్యాకులంగా వున్నది. అమ్మకు బాగోలేదని వుత్తరం రాసినా యిన్నాళ్ళా వెళ్ళకపోవటం నన్ను నేను క్షమించుకోలేక పోతున్నాను. ఎంత కృతఘ్నురాల్ని నర్సింగ్‌హోంలో పేషంట్ల మధ్య తనూ ఒక్కడుగా, తనకోసం ప్రత్యేకంగా చూసే వాళ్ళెవరూ లేకుండా అతన్నొంటిగా వదలటం యిష్టంలేక పోయింది. అతని బాధ నేను తీసుకోలేను కాని ఆ మూల్గుల మధ్య అతన్ని ఒంటరిగా వుంచలేక పోయాను టైఫాయిడ్‌తో వచ్చాడు అంత దిగులుగా కనిపించే మనిషిని నేనెప్పుడూ చూళ్ళేదు. 'బ్రతుకులో యింకేమీలేదు — ఆశపడటానికి' అన్నట్లు చూసేవాడు అతన్నిచూసి జాలిపడకుండా వుండటం నాకు సాధ్యంకాలేదు. ఎక్కడో బ్యాంకులో జూనియర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు పెద్దబ్బాయి స్కూలుఫైనల్లో వున్నాడట అమ్మాయి ఫోర్తుఫారంలో వుందిట ఏడేళ్ళుగా వాళ్ళకు తల్లిలేదుట. వంట చేస్తూంటే చీరంటుకుని చనిపోయిందిట ఎంత క్లుప్తంగా, సామాన్యంగా చెప్పాడు ఆ విషయాన్ని!

వెల్లకిలా పడుకుంటే పీడకల లొస్తాయనేవాడు. కాని ఎప్పుడుచూసినా వెల్లకిలా పడుకుని మూలుగుతుండేవాడు నేను లేపి ఓ పక్కమీద పడుకోమని చెప్పేదాన్ని భార్య పోగానే పిల్లల్ని తనతమ్ముడి దగ్గరకు పంపించేశాడట ఇక్కడ తనొక్కడూ

'ఈ ఒంటరితనం భరించలేక పోతున్నాను' అన్నాడు ఓనాడు నాతో. ఆ మాట నన్నోదార్చినట్లనిపించింది అతనికి నా విషయం ఎవరు చెప్పారో? 'నేను ఈ టైఫాయిడ్ నించి బ్రతికి బయటపడితే మీకు ప్రపోజు చెయ్యాలనుకుంటున్నాను— కాని నాకా అదృష్టం దొరుకుతుందో లేదో' అన్నాడు

'ప్రభువు కృపవల్ల తొందరగానే తగ్గుతుంది' అన్నాను. అన్నట్టే తగ్గింది డిశ్చార్జయి వెళ్ళిన మూడోరోజు మళ్ళీ వచ్చి చేరాడు మళ్ళీ తాగేడట. రిలాప్సయింది. 'నన్నేం చెయ్యమంటారు? నా కర్మ యింతే ..'అన్నాడు. అతనికేం జవాబు చెప్పాలో తోచలేదు. గదికొచ్చి తనివితీరా ఏడ్చాను.

ఎవరో పసిపిల్లాడు కెవ్వుమన్నాడు. నిద్రపోతున్న తల్లి ఒళ్ళోంచి కిందపడ్డాడు. తల్లి గాభరాగా లేచి పిల్లాడిని తీసుకుంది. పిల్లాడు గుక్కపట్టి ఏడ్చాడు. తల్లి పాలిచ్చింది క్షణంలో జనమంతా మేలుకున్నారు — విసుక్కున్నారు. నా మనసులో కలవరం కట్టలు తెంచుకున్నది బాబును విడిచి యిన్నాళ్ళా ఎలా వుండగలిగానని పించింది నిన్నటి నైట్‌డ్యూటీ తర్వాత కూడా నిద్రరాలేదు. నేనెందరికి ద్రోహం చేశానో, ఎన్ని క్షమించరాని తప్పులు చేశానో

రైలు దిగేప్పటికి స్టేషన్ ముందరి చర్చి గడియారంలో ఎనిమిదైంది. మార్కెట్టుదాటి, ఆ పాతసందుల గుండా కంసాలివాడ దాటి మాయింటి సందు తిరిగాను గుండెదడ ఎక్కువైంది కాళ్ళు తడబడ్డాయి ఆ కాస్త దూరమూ యించుమించు పరిగెత్తాను ఇంటికి తాళం! పక్కింటి [illegible] ముసలవ్వ అప్పుడే చెత్త పారవేయటానికి [illegible] వచ్చింది, నన్ను చూసి.

'ఎవరూ, సుశీలమ్మా?' అంది

'అవునవ్వా, అమ్మెక్కడ?' అన్నాను [illegible] ప్రాణం చిక్కబట్టుకుని

'ఇంత ఆలస్యంగా వచ్చావే తల్లీ, మీ బాబాయివాళ్ళింటికి వెళ్ళి వారంరోజుల నాడు మీ అమ్మ అక్కడికే వెళ్ళింది' అంది అవ్వ

'అప్పుడే!'

నడివీధిలో బహిరంగంగా ఏడుస్తూ వాళ్ళింటికి నడిచాను ఇంకెలా అమ్మ!

నన్ను చూడగానే జయకరం బాబాయి కంట తడిపెట్టుకున్నాడు. చంటివాడు కాళ్ళకు చుట్టుకుపోయాడు. 'అమ్మమ్మ దేవునిదగ్గర కెళ్ళిందం'టూ,

బాబాయి చెప్పేడు,

'నెలరోజులుగా వదిన గుండె నొప్పితో బాధపడిందమ్మా రామానుజంగారు ఏదో మూలికరసం తీసిచ్చారు కొంచెం తగ్గినట్లే కనిపించి, పదిరోజులక్రితం మళ్ళీ తిరగబెట్టింది. అప్పుడే వదినకూ, చంటి

వాళ్ళే ఇక్కడికి తీసుకొచ్చాము రాగా మూడుగారే వైద్యం చేశారు. నీకు ఉత్తరం రాశాను. మొన్న మధ్యాహ్నం ఇంట్లో నడుస్తూ పడిపోయింది. స్పృహ తప్పింది నోట్లోంచి నురగలు వచ్చాయి అప్పుడే నీకు టెలిగ్రాం యిద్దామని సాయంత్రం అరింటికి ఆ సంధిలోనే ప్రాణం పోయింది. ఫాదరిగారొచ్చారు ఆ సమయానికే కాని ఒకసారి మనస్పృహలోనే లేదాయె ఆ పొద్దున్నే నీ పెళ్ళి విషయంలో శ్రద్ధ తీసుకొని తొందరగా చేయ్యమని చెప్పింది నిన్న సాయంత్రం వాళ్ళింటికి దగ్గరి చర్చికి తీసికెళ్ళాం. అయినించి బాబాయి గొంతు రుద్ధమైంది

మా బంధువులందరికీ ఉత్తరాలు రాసేడు బాబాయి.

'అమ్మాయ్, ఇప్పుడు మనదే సధరం వాళ్ళా, డేనియల్ మామయ్యా వస్తారు ఈ ఊళ్ళో మనవాళ్ళింకా ఎవరున్నారని. ఫాదరిగారి కాళ్ళు బాబ్బికూడా రమ్మన్నాను ఏదో, ఈ మూడు రోజులు ఇలా గడిస్తే, ఆనాటి వరకు గుంటూరువాళ్ళు కూడా ఒచ్చి ఒస్తారు' అన్నాడు బాబాయి

'ఎలాగోలా జరగనీ బాబాయి' అన్నాను

సాయంత్రం ఫాదరిగారు సైకిలుమీద మా దే వెళ్ళారు బాబాయి, పిన్ని, చంటి వాణ్ణెత్తుకుని నేనూ నడుస్తూ అమ్మ సమాధి చూడటానికి వెళ్ళాం అమ్మ ఇష్ట ప్రకారమే నాన్న సమాధి ప్రక్కనే అమ్మది త్రవ్వేరు

'తొమ్మిదో రోజు పోగానే సమాధి

# కలలో హరివిల్లు

కట్టేద్దాం బాబాయి ఈ ఖర్చుల కెంతవుతుందంటావు?' అన్నాను.

'తరువాత చూద్దాం లేమ్మా. ఇప్పుడెందు కవన్నీ' అన్నాడు బాబాయి.


'నువ్వేమనకోకు బాబాయి అమ్మ అంత్యక్రియల ఖర్చులు ఎవరూ భరించటం నా కిష్టంలేదు ఎంత ఖర్చవుతుందో నాకు తెలియాలి' అన్నాను

'నీ ఇష్టప్రకారమే నమ్మా అంతా నువ్వే భరిద్దువుగాని' అన్నాడు గాద్గదికంగా

బాబాయి ఎంత ఒద్దన్నా వినక ఆ రాత్రి నేనూ, చంటాడూ మా ఇంట్లోనే పడుకుంటామని పట్టుబట్టాను. బాబాయికూడా వచ్చేడు

బాబాయి వాకిట్లో మంచ మేసుకున్నాడు నేనూ, బాబూ లోపల పడుకున్నాం నిద్ర పట్టలేదు లేచి ఇల్లంతా తిరిగను పదిరోజులుగా కదల్చకుండా వంటింట్లోని సామగ్రిమీద దుమ్ము పేరుకుపోయింది ఓ గిన్నెలో పాలువాసన వేస్తున్నాయి. ఆకుపచ్చని వాడిన కొత్తిమీరి విశాలమైన అరుగుమీద ఒంటిగా పడుంది బావిలోంచి అమ్మ తోడుకొచ్చిన నీళ్లు ఓ బిందెలో—ఓ బల్లి చచ్చి తేలుతోంది.

కుండపోతగా వర్షం కురిసింది దీపం ముందు పెట్టుకుని బైబిలు చదువుకుంటూ కూర్చున్నాను మంచాని కెదురుగా




గోడకు అమ్మ పెళ్ళిఫోటో. రెండు గదులను అమ్మ చాలా రోజులనించి వాడుకోనే లేదుట. వాటి గొళ్ళాలు తియ్యాలంటే ధైర్యం చాల్లేదు.

ప్రతి వుదయం — మధ్యాహ్నం — సాయంత్రం అన్నీ నా దిగులును రెట్టింపు చెయ్యటానికన్నట్టు ఒంటరిగా నిరసంగా కనిపించాయి ఈ అసుర సంధ్యల్లో దూరంగా ఏవో మూల్గులు, దగ్గులు, పోట్లాటలు, గొడవలు నా పశ్చాత్తాపాన్ని పెంచాయి అమ్మ ఆకారమెక్కడా కనిపించక పోయినా అమ్మ యింటిపనిలో చూపిన శ్రద్ధ, మూడేళ్ళుగా అమ్మ చేతుల్లో పెరిగిన నా బాబు ఆరోగ్యంగా నిద్దరోతో. ఈ సాయంత్రాలు నేను నగరంలో గడిపే సాయంత్రాలు కావు—కాలంలేని కాలంలోని ఓ బిందువు నాముందు నిలిచినట్టుగా బాధగా-బాధ కింది ఆశ-బాబు నా ఒళ్ళో. ఓ సాయంత్రం నించి మరో సాయంత్రానికి ఇలాగే గతాన్ని మరచి పోతో, నెమరేసుకుంటో

గతసారి నేనిక్కడకు వచ్చినప్పుడే అమ్మ అంది

'నువ్వక్కడెలా గడుపుతుంటావో నాకు తెలుసే నీకన్నా నాకు బాగా తెలుసు నా తమ్ముడవే స్వార్థంతో నీ ఖర్మ యిలా కాల్చానని నేనేడవని రోజులేదు నువ్వు మళ్ళీ నీ యిష్టమైన వాణ్ణి పెళ్ళి చేసుకున్న దాకా నాకు శాంతి వుండదు తల్లీ. ఆ వెధవ యింకెప్పుడూ రాడే. వాడురాడు, రాడని నీకూ తెలుసు నేను చచ్చినా వాడురాడు నీ బతుకిలా నిప్పుల పాల్జేసి వెళ్ళిన వాడు యింకే మొస్తాడు. నీ కెలా చెప్పనే, నీ వంటి ఆడది ఒంటిగా వుండ కూడదు.'


తన తమ్ముడు, భాస్కరరావుతో అమ్మ నన్ను పెళ్ళికొప్పించిందే కాని, ఆ తర్వాత తను పశ్చాత్తాప పడని రోజులేదు నిజానికి అతడు నన్నెప్పుడూ ఆదరంగా చూడలేదు అప్పటి దాకా ఎక్కడో మెకానిక్ పని చేస్తున్న అతను నేను నచ్చుననగానే అది కూడా మానేసి పైగా పనీసుగా తిరిగేడు. అతనికి నేనంటె ఒక్కరవ్వకూడా ఆదరం అభిమానం లేదని మాతో గడిపిన నెల రోజుల్లోనే అమ్మ కూడా తెలుసుకుంది నన్ను డబ్బుకోసం అడగటం, యివ్వకపో

# కలలో హరివిల్లు

**వాటితో మొహ మాటాలతో** ప్రారంభమై విష్ఫూరాలకు దిగి చివరికి బలవంతంగా **తాళం** విరగ్గొట్టి రేషన్ కోసం వుంచిన **డబ్బులు** కూడా తీసికెళ్ళి ఆ కోసం **ఖర్చు** పెట్టుకోవటం దాకా పోయింది. **మందలిస్తే** అమ్మను కూడా ఖాతరు చెయ్యలేదు. అప్పుడే అమ్మ ఏడుపు మొదలైంది. అతనికి నేను కాకపోతే మరో ఆడది దొరికింది. బాబు కడుపులో వుండగా ఓనాడు తాగి వచ్చేడు—నా దగ్గిర చిల్లి **గవ్వకూడా లేదు—సిగ్గులేకుండా అప్పటికే** నాకు తెలిసిన వాళ్ళందరి దగ్గిరా అప్పు చేశాను—నాతో మాట్లాడకుండా వెళ్ళి పెట్టె తీసిచూశాడు. కనిపించలేదు. నన్నడిగాడు. నాకు వళ్ళు మరిచే కోపం వచ్చింది—నిజానికి అతణ్ని నేనెన్నడూ హృదయ పూర్వకంగా ప్రేమించలేదు. కాని భార్యగా నా విధి నిర్వహణలో ఎన్నడూ లోపం రానివ్వలేదు! అతను అది కూడా చూపించక పోవటం ఆనాడు నా జుగుప్సను పరాకాష్ఠకు తెచ్చింది. నోటి కొచ్చినట్టల్లా దూషించాను. మామూలుగా నన్ను బూతులు తిట్టవలసిన అతను ఆనాడు ఏమీ జవాబివ్వలేదు. కాసేపు అలాగె నించుని 'తలుపు దగ్గిరేసుకో' అని వెళ్ళి పోయాడు. అంతే! ఈనాటి వరకూ మళ్ళీ అజ తెలియదు.

ప్రసవానికి నర్సింగ్‌హోంలోనే వుండమన్నారు మాధుర్‌గారు. కాని నాకు నగరమంటేనే భయం పుట్టింది. అమ్మతో పాటు యిక్కడికొచ్చాను. ఇదే వరండాలో కూర్చుని తీరికగా ఏడ్చేదాన్ని. ప్రసవమైందాకా వూరుకున్నది అమ్మ. బాబుపుట్టి సంవత్సరం తిరక్కుండానే 'అమ్మాయ్, ఎన్నాళ్ళిలా వుంటావు?' అని మొదలెట్టింది...మళ్ళీ ఆ మాటెత్తితే వురి పోసుకు చస్తానన్నాను. కాని అమ్మ మానలేదు నేను వురిపోసుకోనూ లేదు. చాల విచిత్రంగా నేను పడుకున్నప్పుడు భాస్కరరావు నా మనసులో కొచ్చేవాడు. అసలు ఆ జ్ఞాపకమే బాధగా వుండాల్సింది. కాని అదేమీలేదు. ఫోటో చూస్తే తప్ప ఆయన మొహం ఎలావుండేదో జ్ఞాపకం రాక పొయ్యేది. ఏవేవో ఆకారాలు వచ్చేవి. కాని ఏవీ ఆయనలా తోచేవి కావు. ఆ కంఠం మాత్రం యింకా విన్పిస్తున్నట్టుగా వుండేది. మా ఎకరం పొలంమీది ఆదాయం ఎక్కువరోజులు రాలేదు. నేను మళ్ళీ ఉద్యోగం చేయాల్సిందే అంది అమ్మ దూరమాలోచించి. చంటివాణ్ని దగ్గిరేసుకుని తను ఇక్కడే వుంటానన్నది.

తొమ్మిదోరోజు గడిచింది. సమాధి కూడా నిర్మించారు. సమాధిమీది శిలువ నే నెన్నడూ అర్థంచేసుకోలేని త్యాగాలుచేసి మౌనంగా వెళ్ళిపోయిన అమ్మగా తోచింది. ప్రశాంతమైన ఆ వేపచెట్టునీడలో శిలువ ముందు **పూలగుత్తితో మొకరిల్లాను.**




స్టేషన్లోకి రైలు వచ్చింది, ఆగింది.

దిగేవాళ్లని దిగనివ్వకుండ కొందరెక్కారు. ఎక్కేవాళ్లని ఎక్కనివ్వకుండా కొందరు దిగారు.

ఎవరో ముసలమ్మ. మూడుకాళ్ల ముసల్ది.

అదుగో, వస్తోంది గబగబ -- రైలెక్కాలని.

విజిల్ కొట్టాడు గార్డు. వూడు వచ్చేసిందా.

ఆ—జ—ఆ—వచ్చింది—వచ్చేసింది ముసలమ్మ—గబగబ—

రైలు కూసింది, కదిలింది, కదిలేసింది.

ఎక్కూ ఎక్కూ అన్నారు కొందరు.

వద్దూ వద్దూ అన్నారు మరికొందరు.

రైలు కదిలింది. సాగిపోయింది.

అన్నట్టు ముసలమ్మ?— ముసలమ్మ ఎక్కిందా?—

లేదు, లేదు. ఎక్కబోయి పడింది—కింద. రైలెక్క బోయి కిందని పడింది పోన్లా.

'చెబితే విన్నదా? కావలసిందే శాస్తి' అన్నారు కొందరు.

'అయ్యోపాపం!— రామరామా!!—' అని మరికొందరు.

'అయినా — ఈ వయస్సులో ఇంకా ప్రయాణమేమిటి?'—అని సానుభూతి పరులు.

ఎవరేమనుకున్న ముసలమ్మ ప్రయాణం మటుకు మానలేదు. రైలు ప్రయాణం కాదు. —పెద్దప్రయాణం.....

*　　　*　　　*

స్టేషనేపక్కనే ప్రసూతి గృహం.

'కేర్ కేర్'మని ఏడుపు.

అప్పుడే పుట్టిందో పాపాయి!—

'అదుగో—ఈ జీవుడు అప్పుడే అక్కడ అవతరించింది' అన్నాడు, ఓ గెడ్డం స్వామిజీ, జ్ఞాన చక్షువు తెరచి. ఈ పరమ రహస్యం వెల్లడించిన ఆ సన్యాసి వెళ్ళిపోయాడు.

*　　　*　　　*

కిట కిట కిట కిట.....

ప్రసూతి గృహం నిండ జనం! జనం!!—

డాక్టర్లు, నర్సులు— ఎవరు చెప్పిన కదల్లేదు జనం.

పోలీసులు రాగనే పోపొమ్మంటూ పారిపోయ్యారు.

పత్రికల వాళ్లొచ్చారు. ఫోటోలు తీసుకున్నారు.

మర్నాడు పేపర్లో వార్త:

'ముసలమ్మ పునర్జన్మ— ప్రత్యక్ష నిదర్శనం— పోలీసు లాఠీఛార్జి— పదిమంది గాయాలు, ముగ్గురి స్థితి ప్రమాదం—

(మరికొన్ని వివరాలకు 13వ పేజీ చూడుడు).

బాబాయి యెప్పుడో వస్తానని వాళ్ళింటి కెళ్ళాడు లాంపులో కిరోసిన్ ఐపోయింది. బాబాయి వచ్చిందాకా ఇలాగే కూర్చోవాలి చీకటిగది బాబు ఏడ్చి ఏడ్చి పడుకున్నాడు గది వూడవలేదు. బాబు చీపురు కట్టకు కట్టిన దారం తెంచేశాడు పుల్లలన్నీ చిందర వందరైనాయి గది యిరుకుగా ఎడారిగా తోచింది. కళ్ళు మూసినా తెరచినా కటిక చీకటిగా వుంది కోరికలు కర్పూరంలా హరించి పోయాయి బ్రతుకు యిబ్బందిగా తోసి చేసిన తప్పగా తోచింది ఓక్షణం.

చలివేసింది. బాబు దుప్పటి తన్నేసుకున్నాడు దూరంగా కుక్క లేడుస్తున్నాయి అరుబయట జయకరం బాబాయి దగ్గు విన్పించింది. పక్కింటో ఎవరో నీళ్ళు తోడుతున్నారు — క్వార్టర్స్‌లో కట్టేసిన కొళాయిలోంచి సన్నగా నీళ్ళు కారటం జ్ఞాపకం వచ్చింది—అతిదూరంగా ఎక్కడో రైలుకూత. ఓదార్పు వంటి ఈ చీకటి

రేపు వెళ్ళాలని నిశ్చయించుకున్నాను.

ఇంటికి తాళం వేసెయ్యకండా, బాబాయి వాళ్ళకు ఎట్లాగూ వాళ్ళిల్లు సరిపోవటం లేదు కనక యిక్కడికే వచ్చి వుండమన్నాను అమ్మ కోరికగా బాబాయి మళ్ళీ నా పెళ్ళి విషయం జ్ఞాపకం చేశాడు కొద్ది రోజుల్లో నా నిర్ణయం తెలియ చేస్తానని చెప్పాను. ●

కన్నీళ్ళతో వీడ్కోలు చెప్పేరు బాబాయి, పిన్ని

రైలు దిగగానే బాబుతోసహా సరాసరి నర్సింగ్‌హోం కెళ్ళాను. అమ్మ మరణం పట్ల డాక్టరుగారు బాధ వ్యక్తం చేశారు నే నడక్కుండానే,

'ఆనందప్రసాద్‌ను డిశ్చార్జ చేశాం సుశీలా, నిన్నడిగానని చెప్పమన్నాడు. తన కిక్కడ బావుండటం లేదుట. లాంగ్‌లీవ్ పెట్టి మద్రాసు వెళ్ళాడు. బ్యాంక్‌లో ప్రయత్నించి అక్కడికే ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటాడుట' అన్నారు.

నా కళ్ళకున్న గంతలేవో విప్పుకున్నట్టుగా తోచింది.

బాబును గుండెకు కదుముకుని 'ఈ బ్రతుకిలా గడపనీ ప్రభూ!' అనుకున్నాను. ●

